దిన పత్రిక
తొలి సమయం
శుక్రవారం , 13 - 3 -2026

# నికార్సైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే పదవులు దక్కుతాయి



**తొలి సమయం, వనపర్తి మార్చ్ 12**

డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యంతో వనపర్తి టౌన్ , వనపర్తి మండల నూతన మండల కమిటీలను నియమించడానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త కాపు శివసేనారెడ్డి అధ్యక్షతన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి నూతన కమిటీలను వేయడం జరిగింది. చిన్నారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎంపీ సర్పంచ్ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించామని వచ్చే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో కూడా విజయం సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చినంక కాంగ్రెస్ పార్టీ నాయకులు నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేయడం వల్ల కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన చేతి గుర్తుకు ఈనాటికి 40% శాతం ఓటు బ్యాంక్ పుష్కలంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లాంటిగొప్ప పార్టీ దేశంలో కాదు ప్రపంచంలో ఎక్కడ లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సోషల్ వర్కర్ గా పనిచేసే పార్టీకి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా 24 గంటల్లో 18 గంటలు రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తున్నారని అన్నారు. సోషల్ మీడియాలో బీఆర్ఎస్ పార్టీ చేసిన తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మడం లేదని అన్నారు. రాహుల్ గాంధీ గారిని బిజెపి సోషల్ మీడియా పప్పు అని పదేపదే విమర్శించిందని కానీ రాహుల్ గాంధీ గారు భారత్ జోడో యాత్ర ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని ఈ నాడు ప్రతిపక్ష నాయకునిగా బిజెపి పార్టీ చేస్తున్న మోసాలను ఒక్కొక్కటిగా నిలదీస్తున్నారని వారికి పార్లమెంటులో మైక్ ఇవ్వడానికి బిజెపి నాయకులు భయపడుతున్నారని అన్నారు. సీఎం ప్రజావాణి లో ఎక్కడ తప్పు చేయకుండా విజయవంతంగా రెండు సంవత్సరాల పైగా పనిచేస్తున్నానని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ మెంబర్ షిప్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో కూర్చుని మెంబర్ షిప్ చేసే వాళ్లమని కానీ రాహుల్ గాంధీ సూచన మేరకు అప్పటి పిసిసి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వనపర్తి నియోజకవర్గంలో 50 వేళ్ళకు పైగా డిజిటల్ మెంబర్ షిప్ చేశామని అన్నారు. 10 సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనేక ఇబ్బందులకు గురి కావడం జరిగింది పార్టీ అధికారంలోకి వచ్చినంక కార్యకర్తలకు పనిచేయకపోతే మనం అసమర్థులుగా మిగులుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడు కుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలకు మధ్య కాంగ్రెస్ నాయకులు వారధిగా ఉండే విధంగా పనిచేసే సేవ దృక్పధం ఉన్నవాళ్లు కాంగ్రెస్ పార్టీ పదవులు ఎంచు కోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా సర్పంచిగా గెలిచిన ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కి గౌరవం చచ్చే విధంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ తగ్గకుండా చూస్తూ ప్రజా ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చి కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకును పెంచాలని సూచించారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా ఓబిసి అధ్యక్షులు కోట్ల రవి, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి జిల్లా ఏఐపిసి అధ్యక్షులు నాగార్జున,వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, వనపర్తి మండల్ కిసాన్ సెల్ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి,వనపర్తి మండల్ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, ప్రవీణ్ సీనియర్ నాయకులు కోళ్ల వెంకటేష్, ఎంట్ల రవి , సురేష్ , నాగరాజు

# పెద్దమ్మ గుడి నిర్మాణమునకు విరాళం అందించిన గ్రామస్తులు



**తొలి సమయం శ్రీరంగాపూర్ మార్చి 12**

శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో గురువారం రోజున పెద్దమ్మ గుడి నిర్మాణం జరుగుతున్న సందర్భంగా ప్రతి కులం నుండి దాతలుగా ముందుకు రావాలని గ్రామ పెద్దలు ప్రజలను కోరడం జరిగింది. దీనికి అనుకూలంగా వెంకటాపూర్ గ్రామస్తులు1) కంసలి అనంత చారి కుటుంబ సభ్యులు వారి కుమారులు 20వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. 2) రాయిని పల్లి రామచంద్రయ్య నాయుడు 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది3) ఎండి మక్బుల్ 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. గ్రామ పెద్దమ్మ గుడి మేనేజ్మెంట్ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పెద్దలు మాజీ సర్పంచ్ కృష్ణయ్య నాయుడు, సూరగౌని ఎల్లా గౌడ్, కుమ్మరి ఆంజనేయులు, కుమ్మరి నాగన్న, కొండయ్య గారి రామచంద్రయ్య, కంసలి సైదుల చారి, ఎండి మక్బుల్, అంజనమ్మ, మండల రిపోర్టర్ మెంటపల్లి శంకర్ నాయుడు, రాజుకుమారుడు తదితరులు పాల్గొన్నారు.

# దాట్ల ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, స్టేషనరీల పంపిణీ



**తొలి సమయం దంతాలపల్లి మార్చి 12:**

దంతాలపల్లి మండలం లోని దాట్ల ఉన్నత పాఠశాలలో టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు చింతల మానస సురేష్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు సుమారు రూ,6000 విలువగల పరీక్షల సామాగ్రి, స్టేషనరీ వస్తువులు దాట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కొమ్మవరపు కృష్ణయ్య చేతుల మీదుగా అందించినారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చింతల మానస సురేష్ ఆర్థిక సహకారంతో పరీక్ష సామాగ్రి, స్టేషనరీ వస్తువులు అందించడం అభినందనీయమని, చిన్నారులు విద్యలో రాణించి, మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించలని అన్నారు. పదో తరగతి పరీక్షల కి సంబంధించి విద్యార్థులు ఎలా సన్నద్ధం కావాలో, పరీక్షలు ఎలా రాయాలో విద్యార్థులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక సదుపాయాలను కల్పిస్తుందని, గ్రామీణ ప్రాంతంలోని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల వైపు మొగ్గుచూపి తమ పిల్లలను సర్కారు పాఠశాలలోనే చేర్పించాలని అన్నారు. టీచర్స్ క్లబ్ బాధ్యులు చింతల సురేష్ మాట్లాడుతూ టీచర్స్ క్లబ్ సేవే మార్గం సేవే లక్ష్యంతో పనిచేస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వారికి అవసరమైన సామాగ్రిని అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామయ్య మాట్లాడుతూ మా పాఠశాలకు పరీక్ష సామాగ్రి అందించడం అభినందనీయమని మరియు పదో ఉత్తమ విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్, స్వప్న, రమేష్, సునీత, ప్రేమ్, కొంపెల్లి రామయ్య, సాయి, రోషిని, యాకస్వామి , మాధవి, రిషిత విద్యార్థులు పాల్గొన్నారు,

# విప్లవోద్యమ చరిత్రలో విక్రమన్న చిరస్మరణీయుడు: జేవీ చలపతిరావు



**తొలి సమయం మహబూబాబాద్ మర్చి 12:**

సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, నల్లగొండ జిల్లా కార్యదర్శి మందడి సత్తిరెడ్డి (విక్రమన్న) 33 సంవత్సరాల క్రితం అతివాద లుంపెన్ శక్తులచే హత్యకు గురయ్యాడని, విప్లవోద్యమంలో విక్రమన్న చిరస్మరణీయమైన పాత్ర పోషించాడని న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జేవీ చలపతిరావు అన్నారు. విక్రమన్న 33వ వర్ధంతి సందర్భంగా బయ్యారం గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఆయన సంస్మరణ సభ జరిగింది. న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో చలపతిరావు ప్రసంగిస్తూ దేశంలో కమ్యూనిస్టు వుద్యమం అతివాద మితవాద పెడదోరణులను ఎదుర్కొన్నదని కారణంగానే దేశంలో విప్లవోద్యమం వెనుక పట్టు పట్టిందని అన్నారు. ఎమర్జెన్సీ కాలంలోను, ఆతర్వాత రాష్ట్రంలో విప్లవోద్యమ నిర్మాణంలో విక్రమన్న కీలక పాత్ర పోషించాడని అన్నారు. దేశంలో హిందుత్వ ఫాసిజం కోరలు చాస్తున్న ప్రస్తుత కాలంలో విప్లవ కమ్యూనిస్టు శక్తులు ఐక్యమై ఫాసిజాన్ని ఎదుర్కోవటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్డీఏ పాలనలో కనీస ప్రజాస్వామిక హక్కులు మృగ్యమౌతున్నాయని, లౌకిక, ప్రజాస్వామిక వాదులపై అర్బన్ నక్సలైట్లు అనే ముద్ర వేస్తూ పాశవిక నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని చలపతిరావు పేర్కొన్నారు. మోడీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం దేశంలో ప్రజలపై ఫాసిస్టు దాడులకు పాల్పడుతూ సామ్రాజ్య వాదుల ముందు పడుతుందని అన్నారు. అలీన విధానాన్ని వదిలివేసి అమెరికా, ఇజ్రాయిల్ సామ్రాజ్య వాదుల యుద్ధోన్మాద చర్యలకు వత్తాసు పలుకుతూ ఇరాన్ పై వారు చేస్తున్న దుర్మార్గమైన యుద్ధాన్ని ఖండించే స్థితి లేదని,మన దేశం ఆహ్వానం మేరకు ఇండియా వచ్చి వెళుతున్న ఇరాన్ నౌకను మన సమీపంలో అమెరికా దాడి చేసి ముంచి వేసినా కనీసం ఖండించలేని దుస్థితి నెలకొందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా లౌకిక ప్రజాస్వామిక శక్తులతో కలిసి కమ్యూనిస్టులు బలమైన సమరశీల పోరాటాలు నిర్మించాలని అదే విక్రమన్నకు అర్పించే నివాళి అని ఆయన అన్నారు. ఈసభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె గోవర్ధన్,జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, ఊకె పద్మ ప్రసంగించారు. సభకు ముందు విక్రమన్న చిత్రపటానికి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు జెండా సత్యనారాయణ,సక్రు, గుజ్జు దేవేందర్,హలావత్ లింగ్యా, శ్రీశైలం,శ్రీధర్,యాకన్న,పుల్లన్న,మాదంశెట్టి నాగేశ్వరరావు, తిరుపతమ్మ, వీరభద్రం,ఊడుగుల లింగయ్య,యస్కె బాబు,రాకేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు...

# ఆర్.టి.సికి 10కోట్ల ఆదాయమే వస్తే ప్రస్తుత,రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు ఎందుకు చెల్లిస్తలేరు



**తొలి సమయం, వనపర్తి మార్చ్ 12**

ఎం.ఎల్.ఏ గారు మీ ఊకదంపుడు ఉపన్యాసాలు పేపర్ ప్రకటనలకే బాగుంటున్నాయి. రీప్లేస్మెంట్ లో కొత్త బస్సులు వేస్తే మీ ఘనత అని చెప్పుకోవడం సిగ్గుచేటు. మహాలక్ష్మి పథకంతో ఆర్.టి.సినీ దివాళా తీయించి ఘనత రేవంత్ రెడ్డిది. నందిమల్ల. అశోక్ జిల్లా మీడియా కన్వీనర్. బి.ఆర్ఎస్ హయాములో ఆర్.టి.సి దివాళా తీసిందని మేఘారెడ్డి ఎంఎల్ఏ అనడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని జిల్లా బి.ఆర్.ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్ విమర్శించారు. నాలుగు కొత్త ఎలక్ట్రిక్ బస్సులు ప్రైవేటు యాజమాన్యంలోనివి వాటిని తాము సాధించామని చెప్పడం సిగ్గుచేటు. ఎలక్ట్రిక్ బస్సులతో కార్మికులను తగ్గించి ఆర్.టి.సి సంస్థను ప్రైవేటు పరం చేయడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని అశోక్ ఆరోపించారు. కె.సి.ఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్.టి.సి సంస్థను లాభాలభాటలో నడిపారని,కె.సి.ఆర్ ఉన్నపుడే కార్మికుల జీతాలు పెరిగాయని,ఆర్.టి.సి కార్మికులకు 64శాతం పి.ఆర్.సి ఇవ్వడం జరిగిందని,కె.సి.ఆర్ గారు ప్రభుత్వంలో ఆర్.టి.సినీ విలీన ప్రక్రియ దాదాపు పూర్తి చేయడం జరిగిందని అశోక్ అన్నారు. రేవంత్ రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్.టి.సి సంస్థను ప్రభుత్వంలో విలీన ఫైల్ మీద సంతకం పెడతానని చెప్పి రెండున్నర ఏండ్లు అయిన దిక్కులేదని అశోక్ ఎద్దేవా చేశారు. ఎం.ఎల్.ఏ గారు చెప్పినట్లు ఆర్.టి.సి లాభాల బాటలో ఉంటే కొత్త ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదని అశోక్ ప్రశ్నించారు. కార్మికులకు పనిభారం పెరిగి ఆత్మ హత్యలకు పాల్పడిన సంఘటనలు జరిగాయని అశోక్ గుర్తు చేశారు. 2014 నుండి 2018వరకు ఎంత ఆదాయం ఆర్.టి.సి ఆర్జించిన విషయం రికార్డులలో ఉంటుందని వనపర్తి డిపోలో నెలకు సగటున 15లక్షల ఆదాయంతో కోట్ల రూపాయల లాభాలతో ఆర్.టి.సి నడిచిందని నందిమల్ల. అశోక్ అన్నారు. నిజంగా ఆర్.టి.సి డిపో 10కోట్ల రూపాయల లాభాలతో నడుస్తుంటే రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు రావలసిన బెనిఫిట్స్ మరియు ప్రస్తుత ఉద్యోగులకు పి.ఆర్.సి ఎందుకు ఇవ్వడం లేదని అశోక్ ప్రశ్నించారు. మహిళల భాగస్వామ్యం అనడం హాస్యాస్పదం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ముందడుగు వేయకపోగా ఇస్తామన్న ప్రతి మహిళకు 2500కూడా దిక్కులేదని అంతేకాకుండా ఆర్.టి.సి బస్సుల కొనుగోలులో మహిళల భాగస్వామ్యం అనడం హాస్యాస్పదం అని విమర్శించారు. ఆర్.టి.సి సంస్థను క్రమంగా ప్రైవేటు పరం చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాయమాటలతో మభ్యపెట్టడానికి చేస్తున్న ప్రకటనలు మాత్రమేనని అశోక్ అన్నారు. ఈ సమా వేశంలో నాయకులు ఎ. కే.పాషా,అలీమ్ ఉన్నారు.

# ఘనంగా స్వయం పాలన దినోత్సవం



**తొలి సమయం మహబూబాబాద్ మార్చి12:**

బుధవారం ప్రాథమిక పాఠశాల బలపాలలో స్వయం పరిపాలన దినోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు ఈ స్వయం పరిపాలన లో అంతా తానై విద్యార్థులు నిర్వహించడం అత్యంత ఆసక్తిని కనపర్చింది,ఉపాధ్యాయ బృందం నిమిత్త మాత్రులుగా ఉంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు,ప్రధానోపాధ్యాయులు రామగాని నిక్షిత్, ఎంఈఓ గా భానోత్ వాసు సాయి హర్షల్ పాత్రలు పోషించారు, మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా కృత్యాదరణ బోధనతో విద్యార్థులను ఉపాధ్యాయులను మరియు గ్రామస్తులను ఆకట్టుకున్నారు, ఈ కార్యక్రమానికి, మీ జ్యోతి మేడం టి రామారావు సార్ న్యాయ నిర్ణయితలుగా వివరించారు. పి వామిక వజ్ర ఎన్ దుర్గా శర్వాణి, పి వివేక్ ఎస్ కళ్యాణీలను ప్రథమ ద్వితీయ తృతీయ మరియు కన్సోలేషన్ బహుమతులు పొందినట్లుగా నిర్ణయించారు , ప్రధానోపాధ్యాయురాలు తేలుకుంట్ల సునీత మరియు ఏ ఏ పి సి చైర్మన్ పద్మ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ బృందం టీ మమత,బి జ్యోతి జీ వినోద్ కుమార్ రామారావు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ల పంపిణీ




**తొలిసమయం, కొత్తగూడెం, మార్చ్ 12 :**

లక్ష్మీదేవిపల్లి మండలం మైలారం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు టీం సంభవ ఫౌండేషన్, హైదరాబాద్ వారి సహకారంతో రూప్లా నాయక్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ కిట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ తరపున విద్యార్థులకు సందేశాన్ని అందించారు. పదవ తరగతి విద్యార్థి దశ జీవితంలో చాలా కీలకమైందని ఈ దశలోనే ప్రతి విద్యార్థికి భవిష్యత్ పై ఒక స్పష్టమైన వైఖరి, ఒక ఉన్నతమైన ఆశయం కూడా కలిగి ఉండాలని, అదే సమయంలో టెక్నాలజీని కొంతమేరకు మాత్రమే వినియోగించాలని మంచి కోసం మాత్రమే వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, స్థానిక యువకులు నూనావత్ విజయ్, రమేష్, విద్యార్థులు మరియు ఇతరులు పాల్గొన్నారు. విద్యార్థులకు ప్రోత్సాహం అందించిన టీం సంభవ ఫౌండేషన్ సభ్యులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలి



## రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే అసెంబ్లీ ముట్టడి చేస్తాం వనపర్తి జిల్లా వడ్డెర నాయకులు

**తొలి సమయం పెబ్బేరు మార్చి 12**

తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు దేవరాజు అధ్యక్షతన ఈరోజు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డినిమర్యాదపూర్వకంగా కలిసి వచ్చే బడ్జెట్ అసెంబ్లీ సమావేశంలో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెర కుల అభివృద్ధికి 1000 కోట్ల నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో వడ్డెర నాయకులు మాట్లాడుతూ వడ్డెర కుల అభ్యున్నత కోసం వడ్డెర కులాన్ని () జాబితా నుండి తొలగించి () జాబితాలో చేరుస్తామని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరెడ్డిమహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల వడ్డెర సంఘం బహిరంగ సభలో ప్రకటించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడుమాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మహబూబ్నగర్ ఎంపీగా ఉన్న సమయంలో వడ్డెర కులాన్ని () లో చేర్చాలని కేంద్రానికి లేఖ రాశారు. 2023 ఎమ్మెల్యే ఎలక్షన్ లోని జూడో యాత్రలో భాగంగా రాహుల్ గాంధీ అనేక బహిరంగ సభలో వడ్డెర కులాన్ని () జాబితాలో చేరుస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టో 31వ పేజీ 5వ లైన్‌లో వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి సరిపడా నిధులు కేటాయిస్తామని మేనిఫెస్టోలో పొందపరిచారు. స్వరాష్ట్రం ఏర్పడ్డాక అధికారం లోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం వడ్డెర్లను ఏనాడు పట్టించుకోలేదని 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశ్రయించారు, కానీ మా వడ్డెర్ల ఓట్లను వేయించుకొని ఎమ్మెల్యేలుగా గెలిచి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వడ్డెర్లను మర్చిపోయి వడ్డెర్లకు ఇచ్చిన హామీలు మర్చిపోయారు. ప్రభుత్వం ఏర్పడి 27నెలలు గడుస్తున్న వడ్డెర్ల అభ్యున్నత గురించి ఎక్కడ మాట్లాడిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రేపు జరగబోయే బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలలో వడ్డెర్ల గురించి ప్రస్తావించి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులు కేటాయించి మరియు వడ్డెర కులాన్ని () జాబితాలో చేర్చుటకు అసెంబ్లీలో బిల్లు పెట్టి కేంద్రానికి పంపాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించని ఎడల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వడ్డెర్లందర్నీ కూడగట్టుకొని అసెంబ్లీ ముట్టడి చేయడానికి సిద్ధంగా ఉన్నామని వడ్డెర నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల అధ్యక్షులు రాజు వనపర్తి మండల అధ్యక్షులు రాజు, పెబ్బేరు మండల ఉపాధ్యక్షులు రామకృష్ణ, మరియు నరసింహా, వనపర్తి మండల యూత్ అధ్యక్షులు కురుమూర్తి, డి ప్రభాకర్, డి కురుమూర్తి వివిధ మండలాల వడ్డెర నాయకులు పాల్గొన్నారు.

# మేఘన సీడ్స్ పై అసత్య ప్రచారం

## తీవ్రంగా ఖండించిన యాజమాన్యం

**తొలిసమయం, కొత్తగూడెం, మార్చ్ 12 :**



గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా వేదికగా మేఘన సీడ్స్, సంస్థపై వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం మరియు కల్పితం. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దురుద్దేశంతో, కంపెనీ ప్రతిష్టను దెబ్బతీయాలనే లక్ష్యంతో ఒక దినపత్రికలో వచ్చిన వార్తలాగా సృష్టించి ప్రచారం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రచారంలో పేర్కొన్న అంశాలకు, వాస్తవాలకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. తమ కంపెనీ ఎల్లప్పుడూ రైతుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ, నాణ్యమైన విత్తనాలను అందిస్తూ వారి నమ్మకాన్ని చూరగొందన్నారు. ఈ తప్పుడు ప్రచారం వల్ల రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారానికి పాల్పడుతున్న వారిపై మరియు దాన్ని ఫార్వర్డ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మేఘన సీడ్స్ కంపెనీ ఇప్పటికే పోలీ సులకు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఈ నకిలీ వార్త మూలాలను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ విభాగం దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దోషులపై సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావున రైతు సోదరులు ఇటువంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని, ఏదైనా సమాచారం కోసం నేరుగా కంపెనీ ప్రతినిధులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.